# పసుపుతాడు

అంబటిపూడి కొండలు

**టీవీలో కదులుతున్న బొమ్మలు టీవీకి ఎదురుగా కుర్చీలో కదలకుండా మౌనంగా కూర్చుని టీవీ స్క్రీన్ వంకే చూస్తున్న కావేరి తప్ప ఆ ఇంట్లో ఇంకెవరూ లేరు.**

అప్పుడు సమయం ఉదయం పదిగంటలు. కావేరి భర్త ప్రసాద్ ఆఫీసుకి వెళ్ళి ఒక గంట సమయం దాటుతోంది.

ఆమె కళ్ళకు ఎదురుగా టీవీలో బొమ్మలు కదులుతున్నాయి. కానీ ఆమె కళ్ళు కదులుతున్న బొమ్మలను చూడటం లేదు. కదలిక లేని తన జీవిత నౌకను చూస్తున్నాయి.

ఆ ఇంటికి తానే యజమానురాలు. కానీ ఆ ఇల్లు ఆమెకు స్వర్గం కాదు. పచ్చి నరకం. ఆమెకు అది ఇల్లు కాదు. అదొక బందిఖానా. ఆ ఇంట్లో తాను బంధించబడిన ఓ చిలుక.

అవును. ఆమెది భయంకరమైన మానసిక వేదన.

ఈ దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యం లేని ఆడది ఒక బానిసతో సమానం. సమానం కాదు నిజంగా బానిసే.

ఆమె ఆర్థికంగా తన భర్తమీద ఆధారపడ్డందుకు విపరీతమైన మానసిక క్షోభ అనుభవిస్తోంది.


తన వైవాహిక జీవితాన్ని శోభాయమానంగా అలంకరించుకుందామని కోటి ఆశలతో కాపురంలోకి అడుగుపెట్టిన మొదటి రాత్రే ఆమెను చూసి వెటకారంగా నవ్వి వెక్కిరించింది.

ఎంత ప్రయత్నించినా కావేరికి గతం జ్ఞప్తికి రాకుండా ఉండలేకపోతోంది.

ఆ రాత్రి తన మొదటిరాత్రి.

భర్త కళ్ళలోకి చూస్తూ పాలగ్లాసు ఇవ్వటానికి సిగ్గుతెరలు అడ్డుపడి కళ్ళు నేలకేసి పాలగ్లాసును అతని చేతికందించింది. అతడు తన చేతిని స్పర్శిస్తూ పాలగ్లాసును తీసుకుంటాడని తలచి సిగ్గులమొగ్గ అయిపోయింది. కానీ అతను మాత్రం ఆమె వంకయినా చూడకుండానే చటుక్కున గ్లాసును తీసుకుని గటగటా తాగేశాడు.

కావేరి తన తలను కొంచెం పైకెత్తి చూసింది. అతని ముఖంలో కళాకాంతులున్నట్లు ఆమెకు అనిపించలేదు. అతనిలో ఉత్సాహం కూడా అంతగా ఉన్నట్లు లేదు. కావేరి అతనిని అదోలా చూసింది.



"నన్ను ఆశీర్వదించండి!" అంటూ అతని పాదాలకు ఆరాధనగా వందనం చేసింది.

వెంటనే అలర్ట్ అయ్యాడు ప్రసాద్.

"ఏయ్ లేలే.. ఇటువంటి పనికిరాని ఆచారాలు నాకు నచ్చవు. అయినా మనిషి కాళ్ళకు మనిషి నమస్కారం చేయడమేంటీ? విడ్డూరం కాకపోతేనూ.." తన పాదాలవద్ద వంగివున్న కావేరిని పైకి లేవదీస్తూ చిరాగ్గా అన్నాడు ప్రసాద్.

"తప్పండీ, అలా అనకూడదు. ఈ పవిత్ర భారతావనిలో ఒక స్త్రీకి జన్మనిచ్చేది తల్లిదండ్రులయితే, ఆ స్త్రీ మెడలో తాళికట్టి ఆమె జన్మకు సార్థకతను చేకూర్చిపెట్టేది కేవలం భర్త మాత్రమే. అటువంటి భర్త ఆ స్త్రీకి దేవునితో సమానాం. ఆడదానికి భర్తే పరమావధి."

కావేరీ ప్రవచనాలు పూర్తికాక ముందే ప్రసాద్ అడ్డుకున్నాడు.

"ఇసే స్టాపిట్" గట్టిగా అరిచాడు.


ఠక్కున నోర్మూసింది కావేరి.

అతని ముఖంలోకి వింతగా చూసింది.

"కొత్తగా పెళ్లయిన అమ్మాయిలు భర్తను తమ చెప్పుచేతల్లో వుంచుకోవడానికి శోభనపు గదిలో ఏవేవో మంత్రాలు ఉపయోగిస్తుంటారని ఎవరో అనుభవజ్ఞులు చెప్తే విన్నాను. కట్టుకున్న భర్త కైలాసపు దేవునితో సమానమని నువ్వు నా మీద పాచికలు పన్నుతున్నట్లున్నావ్! నీ కుయుక్తులకు చిక్కేటంత అమాయకుడ్ని కాదు నేను.."

షాక్ తిన్నట్లు ప్రసాద్‌ను చూసింది కావేరి.

"అసలు నాకు నీ వేషధారణే నచ్చలేదు. ఏంటీ గంగిరెద్దు వేషం? నేచురల్‌గా ఉన్న నీ అందానికి తోడు కట్‌పీసెస్ ధరించావనుకో మరింత సెక్సీగా కనపడతావ్. విప్పేయ్ బట్టలన్నీ విప్పేయ్" అంటూ ఆమెకు దగ్గరగా




*తెనాలిలో జరిగిన 'మన వారసత్వం' గ్రంథావిష్కరణ సభలో సర్వశ్రీ రాజ్యసభ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు, తెనాలి మున్సిపల్ ఛైర్మన్ యడ్ల గంగాధరరావు, డాక్టర్ గోగినేని ఉమ, గ్రంథ సంపాదకుడు డాక్టర్ బాబూ ఆర్ వడ్లమూడి, రచయిత డాక్టర్ వెలగా వెంకటప్పయ్య, ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ ఐ. వెంకట్రావు, కొసరాజు సుబ్బారావు ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.*

అతను అడుగులు వేస్తూంటే కావేరి భయం భయంగా అడుగులు వెనక్కి వేయసాగింది. బలవంతంగా ఆమె ఒంటిమీదున్న వస్త్రాలను పీకి అవతల పారేశాడు.

కావేరి అర్ధనగ్నంగా తయారయి బిక్కుబిక్కు మంటూ అతడ్ని చూస్తోంది భయంగా.

“వండర్‌ఫుల్! ఎల్లోరా శిల్పంలా నీ మేని సొగసులు.. నిన్ను వర్ణించాలంటే నీకు నువ్వే సాటి. అవునూ నాకోడౌటు. కుర్రాళ్ళ గుండెల్లో గుబులు పుట్టించేలా వున్న నీ గ్లామర్‌కి ఎవరూ బీటేయలేదంటావా? ఆఫ్‌కోర్స్ వేశారే అనుకో ఐ డోంట్ కేర్. ఇంతందం నా సొంతమైంది, అదే నాకు చాలు..”

అగ్నిసాక్షిగా తాళికట్టిన భార్యను అర్ధనగ్నంగా చేసి అర్థరహితపు మాటలతో వేధిస్తూంటే కావేరి కళ్ళు కన్నీటి జలపాతాలయ్యాయి.

కళ్ళు తుడుచుకుంటూ కుర్చీలోంచి లేచి టీవీ ఆఫ్ చేసింది. వాటర్ టబ్ దగ్గరికెళ్ళి చన్నీళ్ళతో ముఖం కడుక్కుని, వేడిగా ఓ కప్పు కాఫీ తాగింది.

కందుకూరి వీరేశలింగంగారి జీవితచరిత్ర పుస్తకాన్ని బెడ్‌మీద పడుకుని చదువుతోంది రిలాక్సేషన్ కోసమని.

ఆ పుస్తకంలోని ప్రతి లైనూ తన జీవిత లైన్‌తో పోల్చుకుంటూ వుంది.

స్త్రీ విలువ ఏమిటో కందుకూరి మహాశయుడు చెప్పిన అర్థానికీ, తన భర్త చెప్పిన అర్థానికీ పోల్చి చూస్తే ఆ మహాశయుని పాదధూళి కూడా సోకటానికి తన భర్త అనర్హునిగా అనిపించింది కావేరికి.

ఆ రోజు ప్రసాద్ బాగా త్రాగొచ్చిన రోజు.

“ఛ ఛ! పాడు కంపు. అసహ్యం వేస్తోంది”

తూలుతూ తన దగ్గరికి వచ్చినప్పుడు గొణిగినట్లుగా అంది కావేరి.

“ఏంటే వాగుతున్నావ్? నా మందు కంపు అసహ్యం వేస్తోందా? నిన్నయినా వదులుకుంటాను గానీ, నా మందును మాత్రం మరిచిపోలేను. కట్టుకున్న మొగుడి దగ్గర నుంచి మందు కంపేగాదు, మరేకంపు కొట్టినాకూడా పెళ్ళాం భరించాలి.

అసలు ఒక ఆడదాని మెడలో మరొక మగాడు తాళి వేసి పెళ్ళి ఎందుకు చేసుంటాడో తెలుసా నీకు?

గేదె మెడలో పలుపుతాడు వేయకుంటే అది ఎటెటో తిరుగుతుంటుంది. దాని మెడలో పలుపుతాడు పడిన తర్వాతనే అది మనం చెప్పినట్లు వింటుంది. ఇక్కడ నీ పరిస్థితీ అంతే! నీ ఒక్కదాని పరిస్థితి మాత్రమేకాదు, మన ఇండియన్ ఇల్లాళ్ళ అందరి పరిస్థితీ అంతే.


ఐ మీన్ పాడి గేదెకు పలుపుతాడు. ఆడ గేదెకు పసుపుతాడు..

ప్రస్తుతం నేను నీ మెళ్ళో పలుపుతాడు వేశాను. ఇక నువ్వు ఎటూ కదలటానికి వీల్లేదు. నన్ను కాదని నువ్వు గడప దాటలేవు. ఎందుకంటే, నేను డబ్బు సంపాదించుకుని వస్తున్నాను. నువ్వు నోర్మూసుకుని వండి వడ్డించడమే నీ డ్యూటీ. డబ్బు సంపాదించి ఆర్థికంగా నిలబడలేని ఆడాళ్ళుందరూ మొగుళ్ళను కట్టుకుంటారు. మొగుడి సంపాదనా, మగాడి గోడూ లేకపోతే మీ ఆడవాళ్ళకసలు మనుగడే లేదు. ఇంకోసారి నన్ను అసభ్యంగా చూశావంటే మెడపట్టి బయటకు గెంటేస్తాను, జాగ్రత్త... అడుక్కుతిన్నా ఆవగింజ పుట్టదు. ఏమనుకుంటున్నావో..”

‘పాడి గేదెకు పలుపుతాడూ ఆడగేదెకు పసుపుతాడు’.

ఈ వాక్యం ఆమె చెవుల్లో మళ్ళీ మళ్ళీ ప్రతిధ్వనిస్తోంది.

ఛ ఛ! ఎంత నీచ స్వభావం? ఆడదంటే ఆదిశక్తి అంటారు. ఈ సృష్టికి మూలకారణం స్త్రీయే కదా! పరాశక్తియైన స్త్రీని ఒక పశువుతో పోలుస్తాడా? అంటే తను ఈ రెణ్ణెల్లనుంచీ కాపురం చేస్తున్నది కనీసం హృదయం లేని ఒక మనిషితో కాదు. బండరాతితో. తను డబ్బు



## వెండితెరపైకి అలీషా చినాయ్!

*ఇండియన్ మడొన్నా, భారత పాప్ ప్రపంచపు మహారాణి అలీషా చినాయ్ ఓ హిందీ సినిమాలో నటించనుంది. సంజయ్‌దత్, మహిమాచౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ‘దుబారా’ చిత్రంలో అలీషా చినాయ్ ఓ పాటలో కనిపించనున్నట్లు ఆ చిత్ర నిర్మాత చెబుతున్నారు. ‘మేడ్ ఇన్ ఇండియా’ ఆల్బమ్‌తో యావద్భారత దేశాన్ని ఉర్రూతలూగించిన ఈ అందాల భామ, ఇప్పుడు అదే ఊపుతో తెరపైన కనిపించ నుందని వారి కథనం!*

సంపాదించటం లేదని అతని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తాడా?

"పోస్ట్!" అని గుమ్మం లోంచి పోస్టుమాన్ పిలుపు వినబడేసరికి బెడ్‌మీద పడుకుని తన జీవితం గురించి తీవ్రంగా ఆలోచిస్తున్న కావేరి బెడ్ మీంచి దిగ్గున లేచి మూడు అంగల్లో గుమ్మం వద్దకు పరుగు తీసింది, తన తండ్రి వద్దనుంచే ఉత్తరం వచ్చి ఉంటుందనుకుని.

పోస్టుమాన్ ఆమెకు రిజిస్టర్డ్ కవర్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

కవర్ చించి చూసింది. అది అపాయింట్‌మెంట్ ఆర్డర్. కావేరి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

తను డిగ్రీ పూర్తిచేయగానే ఓ ప్రయివేటు కంపెనీకి ఉద్యోగం కోసం దరఖాస్తు పెట్టుకుంది. దాని పర్యవసానమే ఈ అపాయింట్‌మెంట్ ఆర్డర్.

ప్రసాద్ ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చేసరికల్లా స్యూట్‌కేసూ, బ్యాగూ సర్ది ఉంచుకుంది.

"ఏంటీ పుట్టింటికి వెళ్తున్నావా?" కావేరి అవతారం చూసి అడిగాడు ప్రసాద్.

"అవును వెళ్తున్నాను!" గంభీరంగా బదులిచ్చింది.

"మళ్ళీ ఎప్పుడొస్తావ్?"

"ఇక రాను"

షాక్ తిన్నాడు ప్రసాద్.

"పుట్టింట్లో ఎన్నాళ్ళని వాళ్ళకు భారంగా వుంటావ్? మళ్ళీ నా దగ్గరకు రావలసిందేగా"

"నేను వాళ్ళకేమీ భారం కాను. ఇప్పుడు నేను నా కాళ్ళమీద నిలబడగలను. నాకు ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు నేను ఆర్థికస్వాతంత్ర్యం వున్నదాన్ని. మరొకరి ఆధారం నాకు అవసరం లేదు.

చూడండి, పలుపుతాడు కట్టిన భర్త మహాశయగారూ, ఇన్నాళ్ళు నాకు సంపాదన లేదని నన్ను మీ ఇష్టం వచ్చినట్లు దూషించారు. ఇప్పుడు నాకాసమస్య లేదు.

ఆడదాని మెడలో ఉన్నది పలుపుతాడు అన్నారు కదూ! పవిత్రమైన పసుపుతాడు మీ కంటికి పలుపుతాడులా కనిపించటం మీ పశుతత్వాన్ని తేటతెల్లం చేస్తోంది.

తాళి అంటే పలుపుతాడు కాదు, పెనవేసుకున్న ఇద్దరి జీవితాల గమ్యస్థానానికి మార్గదర్శకత్వం.

రెండు భిన్న అభిప్రాయాలకు ఒకే అర్థం చెప్పగలిగిన పవిత్రాల సమాహారమే పసుపుతాడు.

కలబోసిన ఇద్దరి మనోభావాలను తనలో ఒనర్చుకుని బ్రతుకు బాటకు వెలుగు చూపే దివ్యకిరణం తాళిబంధం.

ఒక ఆడదాని మెడలో మరొక మగాడు పసుపుతాడు వేసేది, ఆడదాని మీద తన ఆధిపత్యం చెలామణి కావటానికి కాదు, తన బ్రతుకు మోదువారకుండా ఎల్లప్పుడూ పచ్చగా చిగుర్చుతూ నిత్యనూతనంగా విరాజిల్లటానికి.

అసలు తాళి విలువా, పసుపుతాడు విలువా, స్త్రీ విలువా తెలియనివాడికి పెళ్ళిచేసుకునే అర్హత కూడా లేదు.

భర్త అంటే భార్యను వంటగదికే పరిమితం చేసి డబ్బు సంపాదించి కుటుంబాన్ని పోషించటం కాదు. భర్త అంటే భార్యను తన గుండెల్లో పెట్టుకొనేవాడు.

లుక్ మిస్టర్ భర్తగారూ! మీరు పసుపుతాడు విలువ తెలుసుకుని నా దగ్గరకు వచ్చిన రోజు నేను మీ వేలు పట్టుకుని నడచి వచ్చి మీతో కాపురం చేస్తాను. అప్పటి వరకూ మీది ఈస్ట్ గోదావరి, నాది వెస్ట్ గోదావరి. గాడ్ బ్లెస్ యూ"

కావేరి అలా గడప దాటి వెళుతుంటే విస్మయంగా ఆమెనే చూస్తుండిపోయాడు గానీ, కనీసం ఆమెను ఆపే ప్రయత్నం కూడా చేయలేకపోయాడు ప్రసాద్. ☆

## బిజీ బిజీగా క్రతీనా!

కత్రీనాకైఫ్ ఇప్పుడు తెలుగులో బిజిబిజీగా గడుపుతోందట! అగ్రహీరోలందరూ తమ సరసన కత్రీనానే కోరుకుంటుండడంతో కత్రీనాకి ఇప్పుడు విపరీతమైన డిమాండ్ పెరిగిందట. క్రైపెక్కించే పరువాలతో కత్రీనా ఇప్పటికే యూత్ గుండెల్లో గూడు కట్టుకుంది. దాంతో టాలీవుడ్ కత్రీనాకిప్పుడు దాసోహమంటోంది. కొసమెరుపేంటంటే సల్మాన్‌ఖాన్ ముంబాయి నుంచి హైదరా బాద్‌కి అదే పనిగా తిరుగుతున్నాడట ప్రియురాలి కోసం!



